






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 13 జూలై 2025


## అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న కుకునూరుపల్లి పోలీసులు

- 185 కేసుల్లో నిందితుల అరెస్టు
- 272 కిలోల రాగి రాగి, 3,24,700 ల నగదు స్వాధీనం
- కుకునూరుపల్లి పోలీస్ లను అభినందించిన సి.పి డాక్టర్ బి .అనురాధ.



మిగతా 4లో

## బీసీలకు 42% రిజర్వేషన్లపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభు గౌడ్

: రాజకీయంగా బీసీలకు న్యాయం జరిగిందన్న అభిప్రాయంతో కృతజ్ఞతలు



మిగతా 8లో

## బిసిల రాజ్యాధికారమే లక్ష్యం

### : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

జహీరాబాద్, మేజర్ న్యూస్ :
నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ఝరాసంగంలోని తన టీమ్ సభ్యులతో కలిసి శ్రీ సంగమేశ్వర స్వామి వారిని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దర్శించుకున్నారు. అంతకుముందు ఉగ్గేల్లి బైపాస్ రోడ్డు వద్ద తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. శ్రీ కేతకీ సంగమేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన తీన్మార్ మల్లన్న ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బిసిలకు జరిగిన అన్యాయంపై బిసిలు ఐక్యమత్యంతో ఉద్యమించి బిసిల రాజ్యాధికారమే లక్ష్యంగా కలిసి కట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి డిల్లి స్థాయి బిసిలకు అణగదొక్కారని గుర్తు చేశారు. 60శాతం ఉన్న బిసిలు ఐక్యమత్యంతో ఉద్యమించి బిసిల



రాజ్యాధికారమే లక్ష్యంగా చేసుకొని బిసి నాయకులను ఓటు తో ఎన్నుకోవాలని అప్పుడే తమ బిసిల సత్తా అర్థం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీమ్ నర్సిహా, విశ్వనాథ్ యాదవ్, నారాయణ యాదవ్, దిగ్వాల్ రమేష్, కొండాపురం నర్సింలు, తీన్మార్ మల్లన్న టీమ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం అత్తను చంపిన అల్లుడు



మిగతా 7లో

## ప్రకృతికి ఆటంకం కలిగిస్తున్న మందుబాబులు

### : పంట పొలాల్లో బీరు బాటిళ్లు క్వాటర్ సీసాలు అడవుల్లో గుట్టల్లో ప్లాస్టిక్ గ్లాసులు వాటర్ బాటిళ్లు





మిగతా 4లో

## ఆకట్టుకున్న ఇష్టా ఫ్రెషర్స్ డే వేడుకలు

### ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు




మిగతా 4లో

## నూతన ఎస్ ఐ ని ఘనంగా సన్మానించిన ఆర్ టి ఐ మండల కన్వీనర్ సాన తిరుపతి



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : నూతన ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన సమత ను శనివారం రోజున ఆర్ టి ఐ మండల కన్వీనర్ సాన తిరుపతి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ , వాహనానికి సంబంధించిన కాగితాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆయా గ్రామాల ప్రజల సహాయ సహకారాలు ఉండాలని కోరారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తప్పవని తెలిపారు. అనంతరం సూర్య దినపత్రిక జిల్లా ప్రతినిధి సత్తు మహిపాల్ రెడ్డి, దుబ్బాక నియోజక వర్గం ఇంచార్జ్ గొట్టం కోటేశ్వర్, మండల రిపోర్టర్ మొగుళ్ళ కొమురయ్య సూర్య డైరీ ని అందజేశారు.

## విద్యుత్ షాక్‌తో తండ్రి-కొడుకు మృతి గొల్లపల్లిలో విషాదం



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంటిపై బోరుబావి ఇనుప పైపులు అమర్చే పనిలో విద్యుత్ షాక్‌తో తండ్రి-కొడుకు ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల సమాచారం మే-రకు - గ్రామానికి చెందిన మా నెయ్య ( 46) కుమారుడు వెంకటేష్ ( 22 ) ఇంటి పైభాగంలో బోర్ పైపులు అమర్చుతుండగా, ప్రమాదవశాత్తు ఇంటి ముందు నుంచి వెళ్లే హైటెన్షన్ విద్యుత్ తీగలకు ఇనుప పైపులు తాకాయి. ఆ వెంటనే ఇద్దరూ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందారు. ఈ దుర్ఘటనతో గ్రామమంతా ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. మృతుల కుటుంబం. బంధువులు. కన్నీటిపర్యంతమయ్యారు.

దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు వార్త అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విద్యుత్ శాఖ అధికారులు పరిశీలన చేపట్టారు.

# పేదల అసైన్డ్ భూములను పెట్టుబడిదారులకు

## అమ్ముకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం : సామాజిక కార్యకర్త రామచందర్

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలోని తోగర్ పల్లి. మహ్మదాపూర్ మునిదేవుని పల్లి గ్రామాలలోని సర్వే నెంబర్418, 44 ఎకరాలు ,సర్వే నెంబర్ 22, 311 ఎకరాలు, సర్వే నెంబర్ 92 ,293ఎకరాలు అసైన్డ్ భూములను గత 50 సంవత్సరాలుగా ఆ గ్రామంలోని ఎస్సీ ఎస్టీ పేద ప్రజలు సాగు చేసుకుంటున్నారు రైతులకు ఆ భూములపై యాజమాన్య హక్కులు కూడా ఉన్నాయి స్వయానా ప్రభుత్వాలే పాస్ బుక్కు లను కూడా ఇష్యూ చేశాయి. కానీ ఇప్పుడు ప్రజా పాలనా అని విర్రవీగిన కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను పడింది పేద ప్రజల సంక్షేమాన్ని ఓర్చుకోలేక తొగర్పల్లి మహ్మదాపూర్ మునిదేవుని పల్లి గ్రామాల్లోని సుమారు 200 మంది రైతుల నుంచి 648 ఎకరాల భూమిని ప్రభుత్వం పెట్టుబడిదారులకు చౌకగా అప్పనంగా అమ్మి కట్ట బెడుతోంది. తొగర్పల్లిలో అయితే గత 15 సంవత్సరాల క్రితమే ఈ భూమిని ఇళ్ల స్థలాల



పేర తీసుకొని ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇంటి జాగా ఇవ్వలేదు ఇల్లు నిర్మించి కూడా ఇవ్వలేదు ఇది కూడా గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే చేసింది. దీని ద్వారా స్థానికఎస్సీ బీసీ పేద రైతాంగం నష్టపోతుంది అంతేకాకుండా దేశంలో రెండు శాతం భూమి కలిగిన దళితుల జీవనాధారమైన అసైన్డ్ భూములను లాక్కోవడమే ప్రజా పాలన అని అనాలా లేదంటే పెట్టుబడిదారులకు వత్తాసు పలికే పెట్టుబడి దారుల కాంగ్రెస్ పాలన అనాలా అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి భూము లను రైతులకే ఇవ్వాలి లేకుంటే పెద్ద ఎత్తున ఎస్సీ బీసీ పేద రైతులను సమీక రించి పోరాటాలు పోరాటాలు చేస్తామని సామాజిక కార్యకర్త రామ్ చందర్ తెలిపారు.

## పాటల పల్లకి 12 గంటలు పోస్టర్ ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ నాయకులు




రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ ఉమ్మడి మెదక్ జిల్లా కళాకారులూ TNGO భవన్ లో 13 వ తేదీన నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించే పాటల పల్లకి 12 గంటలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు. నిజాంపేట మండలానికి సంబందించిన మెదక్ జిల్లా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి వొళ్ళపు స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో సాంస్కృతిక సారథి లో 550 ఉద్యోగాలు ఇచ్చారు అందులో 200 మందికి పైగా ఆట పాట రాని కళాకారులకు అసలు ఉద్యమానికి సంబంధం లేని వారికీ ఉద్యోగాలు ఇచ్చారు రసమయి కి తెలిసిన వారికీ రసమయి కి నచ్చిన వారికీ ఉద్యోగాలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాంస్కృతిక సారథి నీ ప్రక్షాళన చేయాలనీ కోరుతూ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్స్ ముందు మెనిపెస్టోలో ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా అని మాట ఇవ్వడం జరిగింది . అందుకు ఇప్పుడు సాంస్కృతిక సారథిలో అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి పాటల పల్లకి ద్వారా విన్నవించడానికి ఈ పాటల పల్లకి ఏర్పాటు చేయడం జరిగింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అర్హులైన ఉద్యమ కళాకారులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ పాటల పల్లకి కార్యక్రమాన్ని జిల్లాలున్న ప్రతి ఒక్క కళాకారులు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి పంజా మహేందర్ నసీరుద్దీన్ వై వెంకటేశం కాంగ్రెస్ నిజంపేట గ్రామ అధ్యక్షుడు బాబు గరుగుల శ్రీనివాస్ కళాకారులూ దేవేందర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిలో మెరుగైన సేవలు

**- పైలట్ ప్రాజెక్టు కింద దరఖాస్తుల పరిష్కారంలో**

**: తహసిల్దార్ అశోక్ చురుకైన పాత్ర**

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలో భూభారతి పైలట్ ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహిస్తూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో వేగవంతమైన సేవలందించడంలో తహసిల్దార్ అశోక్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. గత నెలలో ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమంలో తమ సిబ్బందితో కలిసి ఫీల్డ్ లెవల్లో పని చేస్తూ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, అనేక సమస్యలను తక్షణమే పరిష్కరించారు. ప్రజలతో నేరుగా ముఖాముఖీ మాట్లాడి, వారి సమస్యలపై సమగ్ర అవగాహన కలిగి, వెంటనే తగిన చర్యలు తీసుకోవడం తహసిల్దార్ అశోక్ విధానం కావడం వల్ల భూభారతిపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. సాంకేతికంగా భూభారతి



వేదికను సమర్థవంతంగా వినియోగిస్తూ, అధికార యంత్రాంగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# "మన గ్రామం మన బాధ్యత"

**- విద్యుత్ స్తంభాల వద్ద ముళ్లపదల వల్ల తలెత్తిన సమస్యలకు పరిష్కారం**

**- స్వయంగా డబ్బులు వేసుకుని జెసిబితో స్నేహితులుగా పనిచేసిన గ్రామ యువకులు**

**- "మన గ్రామం - మన బాధ్యత" నినాదంతో పరిశుభ్రం చేసిన యువత**



కొండాపూర్ మేజర్ న్యూస్ : యువత ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు గ్రామంలో పంచాయతీ ఆదాయం లేకపోవడంతో మౌలిక సదుపాయాల నిర్వహణ ప్రతికూలంగా మారింది.



ముఖ్యంగా గ్రామ రోడ్ల ఇరువైపులా పెరిగిన ముళ్లపదలు రాహదారులపై ప్రయాణం ప్రమాదకరంగా మారేలా చేశాయి. విద్యుత్ స్తంభాల చుట్టూ పెరిగిన మొక్కలు విద్యుత్ సరఫరాలో ఆటంకాలు కలిగించే స్థితికి వచ్చాయి. ఈ సమయంలో గ్రామ యువత ముందుకు వచ్చారు. వారు అధికారులకోసం వేచి ఉండకుండా తమ బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని యువకులు ఒక్కొక్కరు తమకు తోచినంత డబ్బు సమకూర్చుకొని జెసిబిని అద్దెకు తీసుకొచ్చారు. అనంతరం రోడ్ల ఇరువైపులా ఉన్న పొదలు, ముళ్లపదలను పూర్తిగా తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. వీరి సేవను చూసిన గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. "మన గ్రామం మన బాధ్యత" అన్న భావంతో పనిచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రత్నయ్య. ఎస్సీ ఎస్టీ మాజీ విజిలెన్స్ కమిటీ మెంబర్ ప్రేమానందం. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సతీష్. పి ఎ సి ఎస్ మల్కాపూర్ సొసైటీ డైరెక్టర్ పట్నం సురేష్. బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు నవీన్. మాజీ మెంబర్లు శ్రీనివాస్. లక్ష్మయ్య. మాజీ ఉపసర్పంచ్ రాములు. మహేష్.ప్రకాష్. పట్నం రవీందర్. విజయరావు. బిక్షపతి. భాస్కర్. రవి. కిష్టయ్య. యువకులు పాల్గొన్నారు.

## కవలంపేట వెంకన్నకు విశేష పూజలు



కంది మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని కవలంపేట గ్రామంలో వెలసిన శ్రీ పద్మావతి అలువేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వారోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రాంగణం ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా అర్చకులు శ్రీవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ఉభయ దేవేరులతో కలిసి శోభాయమానంగా అలంకరించారు. అనంతరం అష్టోత్తర శతనామ పారాయణం, మంగళహారతులతో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణ మొత్తం వేదఘోషలతో మార్మోగింది.

వేడుకల్లో పాల్గొన్న అశేష భక్తులకు వేద ఆశీర్వాదాలు అందజేసిన అర్చక స్వాములు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామివారి సేవలో పాల్గొనే అవకాశం లభించిందంటూ భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్థుల సహకారంతో ఘనంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం శ్రీవారి కృపతో సమృద్ధిగా సాగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ప్రకృతికి ఆటంకం కలిగిస్తున్న మందుబాబులు

## : పంట పొలాల్లో బీరు బాటిళ్లు క్వాటర్ సీసాలు అడవుల్లో గుట్టల్లో ప్లాస్టిక్ గ్లాసులు వాటర్ బాటిళ్లు



కొల్చారం మేజర్ న్యూస్:మెదక్ జిల్లా కొల్చారం మండలం లోనే కాకుండా ఎక్కడ చూసినా ఇదే తంతు ప్రకృతిని కాపాడే వంతు మనందరిపై ఉంది ముఖ్యంగా యువత పై ఉన్నట్టే విచ్చలవిధిగా ఎక్కడపడితే అక్కడ మందు సీసాలు బీరు బాటిళ్ళ ప్లాస్టిక్ గ్లాసులు వాటర్ బాటిల్లు పంట పొలాల్లో కాకుండా ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా కనిపిస్తున్న దృశ్యం పట్టి పట్టనట్లు అధికారులు విచ్చలవిధిగా వ్యవహరిస్తున్న మందుబాబులు అడవుల్లో గుట్టల్లో ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్నాయి మందు బాబుల బాగోతాలు ప్రకృతికి ఆటంకం కలిగే విధంగా కార్యక్రమాలు జరిపిస్తున్నారు ఇప్పటికీ ఎన్నో గవర్నమెంట్లు వచ్చిపోతూ ఉన్న ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు పై చర్యలు తీసుకుంటామని చెబుతూ వదిలేస్తున్నారు ఇది ఇలాగే కొనసాగుతాయి ప్రకృతికి ఆటంకం కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయి పంట పొలాల్లో పంట పండించే రైతన్నకు కష్టాలు మొదలైనట్లే పంట పొలాల్లో రైతు దిగి తన కార్యక్రమాలు నిర్వహించాలంటే భయానికి గురవుతున్నారు ఎక్కడ మందు సీసాలు బీరు బాటిల్లు ఉన్నాయో భయానికి గురి అవుతున్నారు పంట పొలాల్లో నాటు వేసేందుకు దిగితే కాళ్లకు సీసాలు తగిలి గాయాలు పాలవుతున్నారు ఇదే కాకుండా అడివి దారి పొడవును గుట్టల్లో రాళ్ళల్లో మందు సీసాలు బీరు బాటిళ్లు ప్లాస్టిక్ కవర్లు వాటర్ బాటిళ్లు కనబడుతున్న వైనం వైన్స్ పరిసర ప్రాంతాల్లో పర్మిట్ రూములో ఉన్నప్పటికీ వాటిని వదిలేసి ఇస్తాతిరిగా ఎక్కడపడితే అక్కడ సిట్టింగులు జరిపేస్తున్నారు దారి పొడవునా పోవాలంటే భయానికి గురవుతున్నారు ప్రజలు ఎక్కడ చూసినా మందుబాబులు వారి కార్యక్రమాలు నిర్వహించి సీసాలు పగలగొట్టి అక్కడ నుంచి వెళ్ళిపోతున్నారు సీసాలు పగలకొట్టడంతో దారిలో నడిచి వెళ్లే వారికి గాయాలకు గురవుతున్నారు అంతే కాకుండా అడవిలో తిరిగే జంతువులకి గాయాలు అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి తక్షణమే ఇలాంటి చర్యలు ఎవరైనా చేయబడితే వారిపై చర్యలు తీసుకొని తగు జాగ్రత్తలు చేపట్టాలి ఎవరైనా ఇలాంటి చర్యలు కు పాలు పడితే వారిపై చర్యలు తీసుకునే అన్ని అధికారాలు అధికారులకు ఉన్నప్పటికీ మౌనంగా ఉండడం అధికారుల తీరు.



# ఆకట్టుకున్న ఇష్టా ఫ్రెషర్స్ డే వేడుకలు

## ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు




అమీన్ పూర్ మేజర్ న్యూస్...ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళాశాల కృష్ణవేణి క్యాంపస్ పటేల్ గూడ బ్రాంచ్ ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం కిష్టారెడ్డి పేట్ లో ఎస్ఎల్వి కన్వెన్షన్ సెంటర్లో ఇష్టా విద్యాసంస్థల అకాడమిక్ డీన్ వి.ప్రేమ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్మీడియట్ జిల్లా అధికారి డి గోవిందరావు మరియు పటాన్ చెరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ జిల్లా అధికారి డి.గోవిందరావు విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ పుట్టినప్పుడు ఉయ్యాల్లో వేస్తారు, చనిపోయినప్పుడు నలుగురు మోస్తారు,ఈ మధ్యలో మనం ఏదో ఒకటి చేయాలి అని చెప్పారు, ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశలోనే ఒక మంచి గోల్ పెట్టుకుని కష్టపడితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువు మీద దృష్టి పెట్టాలని అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు.యువత చేతిలోనే భారతదేశ భవిష్యత్తు ఉందని,విద్యార్థులు ఈ దశలో సక్సెస్ కావడానికి ఒక మంచి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ప్రతి విద్యార్థి లో అన్ని మంచి లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో ఉంటూ క్రమశిక్షణతో చదువుకోవాలని తెలిపారు.కొత్త, పాత విద్యార్థులకు మధ్య స్నేహ భావాలు రూపొందించుకోవడంలో ఫ్రెషర్స్ డే చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పటేల్ గూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ పి.దీప,వైస్ ప్రిన్సిపల్ రాధా, బీరంగూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ జె.తులసి, వైస్ ప్రిన్సిపల్ పి.పవన్,ఇష్టా ఐఏఎస్ అకాడమీ పటాన్ చెరు బ్రాంచ్ హెడ్ మాధవి,ఇష్టా విద్యాసంస్థల ఫిజికల్ డైరెక్టర్ డి.రమేష్ , విద్యాసంస్థల అడ్మిన్ జె.వినోద్ కుమార్,ఎస్.వర్మ,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.









# బీసీలకు 42% రిజర్వేషన్ చట్టం

- కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయే ఘనత
- బీసీలకు హక్కుల పునరుద్ధరణకు రాహుల్ గాంధీ
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- బీసీ సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : సిరిగిరి కృష్ణమూర్తి



కొండాపూర్ మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను అమలు చేస్తూ చరిత్రాత్మక చట్టాన్ని తెచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీసీ సంఘాలు ప్రశంసిస్తున్నాయి. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని రాష్ట్ర యువజన బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి నరసింహం తెలిపారు. బీసీల హక్కుల కోసం పోరాడే ప్రభుత్వంగా కాంగ్రెస్ను చరిత్రలో నిలిపేలా ఈ చట్టం మారు-స్తుందని ఆయన అన్నారు.

# ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## తెలిపిన ఎన్ఎస్ఏ నాయకులు చెర్ల ఆంజనేయులు



నర్సాపూర్ సూర్య మెజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎన్ఎస్ఈఐ నాయకులు చాలా ఆంజనేయులు గారు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ గత పదివేలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను పక్కనపెట్టి కుటుంబ పాలన పాలన చేశారన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించడం సంతోషక మన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కులాలను గుర్తించి న్యాయం చేసే విధంగా చూస్తున్నారని యువత గర్వపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# 37 పాఠశాలకు అటల్ టింకరింగ్ ల్యాబ్స్ మంజూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్: జిల్లాలోని 37 పీఎం శ్రీ పాఠశాలలకు అటల్ టింకరింగ్ ల్యాబ్స్ మంజూరైనట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శనివారం వెల్లడించారు. ఎంపికైన పాఠశాలల్లోని సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో జిల్లాలోని నాలుగు కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులలో పరిశోధనాత్మక దృక్పథం పెంచడానికి, సాంకేతికతపై ఆసక్తి పెంపొందించేందుకు ఈ ల్యాబ్స్ దోహదపడతాయని అన్నారు. భవిష్యత్ విజ్ఞాన సాంకేతిక రంగాలకు బీజం వేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ శిక్షణల అనంతరం ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాజెక్టుల రూపంలో ప్రాతిపదికను అందించనున్నారు.

# కొత్త మండలాల వారీగా ఎన్నికలకు రంగం సిద్ధం

సంగారెడ్డిమేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చిన వెంటనే గ్రామీణ రాజకీయాల్లో చలనం మొదలైంది. సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎంపీటీసీ స్థానాల పునర్విభజనకు సంబంధించి తుది జాబితా మంగళవారం విడుదలయ్యే అవకాశం ఉంది. జిల్లాలో మొత్తం 27 మండలాల కోసం 27 జడ్పీటీసీ స్థానాలు, ఆయా మండలాలకు ఎంపీపీలు కొలువు తీరనున్నారు. గతంలో ఉన్న 271 ఎంపీటీసీ స్థానాల సంఖ్య నూతన మండలాల నిర్మాణంతో కొంత మారే అవకాశం ఉంది. ఈ మేరకు అధికార యంత్రాంగం తుది ఖచ్చితమైన సంఖ్యను ప్రకటించనుంది. గ్రామస్థాయిలో పాలనలో ప్రజాప్రతినిధుల ఎంపికకు కీలకమైన ఈ ఎన్నికల నేపథ్యంలో నాయకుల్లో హుషారుతో పాటు ప్రజల్లోనూ ఆసక్తి పెరుగుతోంది. కొత్త మండలాల పరిధిలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రజలకు పరిపాలన మరింత సమీపానికి రానుందని అధికారులు భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రస్తుత ప్రజాప్రతినిధులు, అభ్యర్థులు, పార్టీ శ్రేణుల్లో ఓటర్లను ఆకర్షించే వ్యూహాలు వేస్తున్నారు. త్వరలోనే షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా రాజకీయ వేడి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది.

# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక నియోజక వర్గంలో ని దుబ్బాక మిర్ దొడ్డి అక్బర్ పేట భూ%శీ%పల్లి మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం రోజున దుబ్బాక లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 98 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు రూ 35.20000/వేల చెక్కులను అందజేసిన దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ... అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అన్నారు.వేలాది మంది పేద మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థికంగా చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజక వర్గంలో వివిధ మండలాల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు,మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,కూడవేల్లి రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి,ఎస్సీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు,వార్డు ఇంచార్జులు, మహిళా కాంగ్రెస్ పార్టీ మహిళ లు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు ఆత్మ కమిటీ డైరెక్టర్లు,అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న కుకునూరుపల్లి పోలీసులు

**- 185 కేసుల్లో నిందితుల అరెస్టు - 272 కిలోల రాగి రాగి, 3,24,700 ల నగదు స్వాధీనం**

**- కుకునూరుపల్లి పోలీస్ లను అభినందించిన సి.పి డాక్టర్ బి .అనురాధ.**



కుకునూరుపల్లి,మేజర్.న్యూస్: విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులో నుంచి కాపర్ ( రాగి) ను తీసి దొంగతనంగా అమ్ముకుంటూ జల్సాలకు పాల్పడుతున్న ఓ అంతర్రాష్ట్ర దొంగల ముఠాను కుకునూరుపల్లి పోలీసులు అత్యంత చాకచక్యంతో పట్టుకున్నారు. సుమారు 185 కేసుల్లో నిందితులుగా ఉన్న ఈ దొంగల ముఠాను పట్టుకున్న పోలీసు బృందాలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ప్రత్యేకంగా అభినందించారు. అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు నేపథ్యంలో శనివారం కమీషనరేట్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సి.పి అనురాధ మాట్లాడుతూ... రాజస్థాన్ రాష్ట్రంలోని భరత్ పూర్ జిల్లా, జూనతి గ్రామానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్, మహమ్మద్ షాకీర్, ప్రస్తుతం పరారీలో ఉన్న తెలిమ్ ఖాన్, సలీం అలియాస్ సోహెల్, అక్రమ్ అని ఐదుగురు నిందితులు జెసిబి డ్రైవర్లుగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పలుచోట్ల పనిచేస్తున్నారు. తాగుడుతో పాటు పలు వ్యసనాలకు బానిసలైన వీరికి వచ్చే జీతం డబ్బులు చాలకపోవడంతో దొంగతనాలకు పాల్పడ్డారు.వీళ్లు పనిచేసే చోట్ల నిర్మానుష్య ప్రదేశాలలో ఉండే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను లక్ష్యంగా చేసుకొని రాత్రిళ్ళు ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులోని కాపర్ వైర్ ను దొంగిలించి వాటిని అమ్ముకొని జల్సాలకు పాల్పడుతున్నారు. సిద్దిపేట జిల్లాతో పాటు కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, రాచకొండ కమిషనరేట్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోనీ మొత్తం 185 కేసులలో వీరంతా నిందితులుగా ఉన్నారు. గత నెల 27 వ తేదీన కొండపాక మండల కేంద్రంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ ను ఎత్తుకెళ్లినట్టుగా విద్యుత్ శాఖ ఏ ఈ కుకునూరు పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరుసగా అనేకచోట్ల ఇలాంటి దొంగతనాలు జరుగుతుండడంతో పాటు రైతులకు కరెంటు సరఫరా జరాక ఇబ్బందులు ఏర్పడడంతో దొంగలను ఎలాగైనా పట్టుకోవాలని దృఢ సంకల్పంతో గజ్వేల్ ఏసిపి నరసింహులు ఆధ్వర్యంలో తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ ఐ శ్రీనివాస్, బేగంపేట ఎస్ ఐ మైపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, రమణ, కానిస్టేబుళ్ల రమేష్ ,శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, నరేష్ ,తిరుపతి, సతీష్, మజీద్ ,రత్నాకర్, చంద్రం, స్వప్న, వనిత, శ్రీకాంత్, రమేష్ లతో పోలీసు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు అధునాతన సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో కుకునూరు పల్లి పోలీసులు నిందితులు మహమ్మద్ అజారుద్దీన్, మహమ్మద్ షాకిర్లను పట్టుకున్నారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు సిపి అనురాధ తెలిపారు. నిందితుల నుంచి 272 కిలోల కాపర్ వైరు, 3,24,700 రూపాయల నగదు, ఒక మోటార్ సైకిల్, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అతి తక్కువ సమయంలో, అత్యంత చాకచక్యంతో పట్టుకున్న కుకునూరుపల్లి ఎస్.ఐ శ్రీనివాస్ తో పాటు కానిస్టేబుల్ సూరంపల్లి రమేష్,పోలీస్ ఇబ్బందుని పోలీస్ కమిషనర్ అనురాధ ప్రత్యేకంగా అభినందించారు.

# బీసీ రిజర్వేషన్ అమలు చేసి చూపిస్తున్నాం

**- కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే వెనక్కి తీసుకోదు - పేద ప్రజల ఇంటికలను సాకారం చేస్తున్నాం**

**- సిద్ధిపేట 14వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ - హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ**



సిద్ధిపేట మేజర్ న్యూస్: కులగణన చేసి బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాట మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి చూపిస్తున్నామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు.శనివారం సిద్ధిపేటలోని స్థానిక మున్సిపల్ 14వ వార్డులో స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఆలకుంట మహేందర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ,పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తో కలిసి హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ పేద ప్రజల ఇంటి కలను సాకారం చేస్తున్న మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో పేరు రానివారు ఆందోళన పడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తామన్నారు.గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని కెసిఆర్ మాయమాటలు చెప్పి కాలయాపన చేశారని కెసిఆర్ ప్రభుత్వంలో ఆయన కుటుంబం సంక్షేమం తప్ప ప్రజల సంక్షేమం పట్టించుకోలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పెంచుకున్నారని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా తెలంగాణను మార్చారని కానీ ఆ అప్పులను చెల్లిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.బీసీలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు కుల గణన చేసి దేశానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని ఎంత కష్టమైనా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకునేందుకు రాష్ట్రంలో దాడులకు పాల్పడుతూ అలజడి చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని మండి పడ్డారు.బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దొంగ డ్రామాలు నాటకాలను ప్రజలు నమ్మవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి,గయాజుద్దీన్,సనా,రజిత,వల్లపు శ్రీకాంత్,రాకేష్,సాయి ప్రతాప్ తదితర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతసాగర్ లో వైభవంగా బోనాలు





కొండాపూర్ మేజర్ న్యూస్ : అనంతసాగర్ లో దుర్గమ్మ జాతర మహోత్సవం వైభవంగా సాగుతోంది. శనివారం ఆషాడ మాస ఉత్సవాల్లో భాగంగా కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ లో దుర్గమ్మ జాతర మహోత్సవం ఘనంగా కొనసాగుతుంది. గ్రామంలోని పోచమ్మ దుర్గమ్మ మైసమ్మ ఎల్లమ్మ దేవాలయాలకు మహిళలు బోనాలతో శివసతుల ఊరేగింపులతో తరలివెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పద్మశాలీయు లు బోనాలతో తరలివెళ్లి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో శనివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాబాద్ ఉజ్జయిని మాత మహంకాలమ్మ బోనాల సందర్భంగా ప్రతి ఏటా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి దూపదీప నైవేద్యాలతో బోనాలు సమర్పిస్తామన్నారు. అమ్మవారి కృపతో పాడిపంటల సుభిక్షంగా పండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 63 మంది లబ్ధిదారులకు 30 లక్షల యాభై ఎనిమిది వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు..



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ నియోజకవర్గంలోని 63 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 30 లక్షల 58 వేల చెక్కులను శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఆవుల రాజిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందిన వారి కి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదపడుతుందని నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లలితా నర్సింగ్ నాయక్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా మండల పార్టీ అధ్యక్షుడు గుర్రాల మల్లేశం నాయకులు ఉదయ్ కుమార్ రామా గౌడ్ రాజు గౌడ్ మన్నే భీమ్ దాడిగా నరేష్ రవి నాయక్ మున్ను తదితరులు ఉన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్

## -కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్

కొల్చారం మేజర్ న్యూస్: ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి భారత దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఎన్నో ఏళ్ల కలలు నిజం చేస్తూ బీసీలు అత్యధికంగా ఉన్నచోట బీసీలకు ఉద్యోగాలలో గాని స్థానిక సంస్థల పదవులలో గాని ఉన్నత స్థానం కల్పించాలని సదుద్దేశంతో ఏదైతే ఈ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీచేసిన ముఖ్యమంత్రి కి సహచర మంత్రివర్యులకి. బీసీ సంక్షేమం తరుపున మంత్రివర్గంలో పనిచేసిన బీసీ రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకి అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ... గత బిఆర్ఎస్ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వంలో 10 సంవత్సరాలు మంత్రివర్గంలో పనిచేస్తూ బీసీ మంత్రులు గాని బీసీ నాయకత్వం గానీ ఏనాడు బీసీ రిజర్వేషన్ 33% నుంచి 23% తగ్గించిన నోరు విప్పకుండా ఉండి ఈరోజు మా ముఖ్యమంత్రి బీసీలను 33 శాతం నుంచి 42 శాతానికి పెంచిన సందర్భంలో జీర్ణించుకోలేకపోతున్నారు అలాంటి కల్లబొల్లి నాయకుల మాటలు నమ్మద్దని బీసీ సమాజానికి తెలియజేస్తూ ... ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరియు మా కొల్చారం మండలంలో కూడా బీసీ నాయకత్వం బలపడి రాష్ట్రంలోనూ జిల్లాలోనూ కొల్చారం మండలంలోని అన్ని వర్గాలను కలుపుకొని రానున్న స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పీటీసీ . సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బీసీలు ముందు వరుసలో ఉండి కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని స్థానాలు పోటీ చేసి. ఏదైతే బీసీ సంక్షేమం కోసం పాటుపడుతున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత పార్లమెంట్ ప్రత్యక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి .రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకి . తెలంగాణ రేవంత్ రెడ్డి కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు కి గిఫ్ట్ గా ఇచ్చి బీసీల సత్తా చాటాలని అందులో భాగంగానే ఈరోజు ముఖ్యమంత్రి కి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు.



ఈ సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున బీసీలను ఏకధాటిపై తెచ్చి బీసీ నాయకుల మందిరం ఒకతాటిపై నడవాలని ఈ సందర్భంగా పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాను నాగుల గారి మల్లేష్ గౌడ్.

# స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్స్ ప్రవేశాల కొరకు ఎంపికలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న గచ్చిబౌలి స్టేడియం మరియు ఎల్. బి. స్టేడియం స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్స్ నందు 2025-26 సం. నకు గాను ప్రవేశాల కొరకై ఎంపికలు నిర్వహించబడుచున్నాయి. గచ్చిబౌలి స్టేడియం నందు హాకి అకాడమికి బాలురు 24, బాలికలు 24 & అథ్లెటిక్స్ అకాడమీకి బాలురు 15, బాలికలు 15 మరియు ఎల్. బి. స్టేడియంనందు హ్యాండ్ బాల్ అకాడమీకి బాలురు 14 & ఫుట్ బాల్ అకాడమీకి బాలురు 24 ప్రవేశాల కొరకు 15-07-2025,16-07-2025 తేదీలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ గచ్చిబౌలి మరియు ఎల్. బి. స్టేడియం నందు హాజరు కాగలరు. ఈ ప్రవేశాలలో పాల్గొనే అభ్యర్థులు క్రింద సూచించబడిన నియమ నిబంధనలు అనుసరించి మరియు క్రింద తెలిపిన దృవపత్రాలతో హాజరు కాగలరని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి యం . ఖాసిం బేగ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. లి నియమ నిబంధనలు 1)12 నుండి 16 సంవత్సరాలు కలిగి ఉండవలెను. 2)తెలంగాణ క్రీడాకారులై ఉ ండవలెను. 3)ఎన్ఎస్ఎఫ్ సబ్ జూనియర్ నేషనల్, SGFI నేషనల్స్ మరియు స్టేట్ అసోసియేషన్ వారు నిర్వహించే స్టేట్ లెవెల్ ఛాంపియన్ షిప్ లలో పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ధ్రువీకరణ పత్రములు: 1)క్రీడల్లో పాల్గొన్న మరియు విజయం సాధించిన ధ్రువీకరణ పత్రము. 2)స్టడీ సర్టిఫికెట్ స్కూలు/ కాలేజీ నుండి పొందినది. 3)జనన ధ్రువీకరణ పత్రము ఎమ్మార్వో MRO నుండి కానీ మున్సిపల్ కార్పొరేషన్ నుండి గాని పొందినది. 4)ప్రస్తుతము దిగిన పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ 10. 5)ఆధార్ కార్డు లేదా ఏదయినా నివాస ధ్రువీకరణ పత్రం .

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం అత్తను చంపిన అల్లుడు




తొగుట జూలై 12.మేజర్ న్యూస్ సినిమాలో మాదిరి నేరం చేసి తప్పించుకోవాలని నిర్ణయించుకున్న అల్లుడు ఒక మాస్టర్ ప్లాన్ వేసి వికలాంగురాలులైన సొంత అత్తను హత్య చేయించాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లాలో చోటు చేసుకుంది. పోలీస్ కమిషనర్ డా. అనురాధ తెలిపిన వివరాల ప్రకారం... తొగుట మండలం పెద్ద మాసం పల్లి గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేష్ పౌల్ట్రీ ఫారం పెట్టి వ్యవసాయం చేయగా రూ. 22 లక్షల వరకు నష్టం వచ్చింది. ఎలాగైనా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్న తాళ్ల వెంకటేష్ మరణించిందని నమ్మించి ఇన్సూరెన్స్ డబ్బులు అత్తమ్మను చంపి రోడ్డు ప్రమాదంలో కాజేయాలని పథకం పన్నాడు. ఈ మేరకు కేసీఆర్ నగర్ లో నివాసం ఉంటున్న స్వంత అత్తమ్మ తాటికొండ రామవ్వ పేరిట పోస్ట్ ఆఫీస్ లో రూ. 15 లక్షల ఇన్సూరెన్స్, ఎస్ బీఐ బ్యాంకులో రూ. 40 లక్షల యాక్సిడెంట్ పాలసీ చేయించాడు. ఈ విషయం స్నేహితుడు తాళ్ల కరుణాకర్ కు చెప్పాడు. ఈ విషయంలో సహాయం చేస్తే తనకు అప్పు ఉన్న రూ. 1 లక్ష 30 వేలు ఇవ్వనవసరం లేదని, ఇన్సూరెన్స్ డబ్బులు సమానంగా పంచుకుందాం అని చెప్పగా కరుణాకర్ ఒప్పుకున్నాడు. అదే విధంగా కరుణాకర్ తండ్రికి మాయ మాటలు చెప్పి తండ్రి పేరిట ఉన్న 28 గుంట భూమిని సైతం రైతు బీమా డబ్బుల కోసం రామవ్వ పేరిట చేపించాడు. ఈ క్రమంలో ఈ నెల 7వ తేదీన తాటికొండ రామవ్వను పెద్దమాసన్ పల్లికి తీసుకొస్తున్నట్లు వెంకటేష్ వాట్సాప్ కాల్ ద్వారా కరుణాకర్ కు సమాచారం ఇచ్చాడు. పథకం ప్రకారం వెహికల్ అద్దెకు తీసుకొని తుక్కాపూర్ వద్ద వేచి ఉండాలని సూచించాడు. థార్ వాహనం అద్దెకు తీసుకొని వేచి ఉన్న కరుణాకర్ కు తాళ్ల వెంకటేష్ వాట్సాప్ కాల్ చేసి అత్తమ్మను భూమి వద్ద రోడ్డు పైన కూర్చోబెట్టి పొలంలోకి వెళ్లినట్లు చెప్పి వాహనం తో గుద్ది చంపేయాలని సూచించాడు. కరుణాకర్ థార్ వెహికల్ వేగంగా నడుపుకుంటూ వచ్చి రోడ్డు 3న కూర్చున్న రామవ్వను గుద్ది వెళ్లిపోయాడు. నంతరం కరుణాకర్ సమాచారం వెంకటేష్ కు సూచించాడు. థార్ వాహనం అద్దెకు తీసుకొని వేచి ఉన్న కరుణాకర్ కు తాళ్ల వెంకటేష్ వాట్సాప్ కాల్ చేసి అత్తమ్మను భూమి వద్ద రోడ్డు పైన కూర్చోబెట్టి పొలంలోకి వెళ్లినట్లు చెప్పి వాహనం తో గుద్ది చంపేయాలని సూచించాడు. కరుణాకర్ థార్ వెహికల్ వేగంగా నడుపుకుంటూ వచ్చి రోడ్డు పక్కన కూర్చున్న రామవ్వను గుద్ది వెళ్లిపోయాడు. తదనంతరం కరుణాకర్ సమాచారం వెంకటేష్ కు అందించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న వెంకటేష్ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తన అత్తమ్మ చనిపోయిందని డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన తొగుట పోలీసులు దర్యాప్తు లో భాగంగా కూపి లాగగా డబ్బుల కోసమే అత్త హత్యకు పథకం పన్నినట్లు తాళ్ల వెంకటేష్ ఒప్పుకున్నట్లు సీపీ అనురాధ తెలిపారు. కేసు ఛేదించిన తొగుట సీఐ లతీఫ్, ఎస్ ఐ రవికాంత్ రావు ను సీపీ అభినందించి రివార్డు అందజేశారు.

# నీలం మధు ను కలిసిన ఎన్ ఎంఆర్ నూతన కార్యవర్గం



జహీరాబాద్, మేజర్ న్యూస్ : జహీరాబాద్ డివిజన్ ఎన్ ఎంఆర్ యువసేన అధ్యక్షుడు బోయిని రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం నీలం మధు ముదిరాజ్ నివాసంలో నాయకులు కలిశారు. అనంతరం ఆయనకు శాలులతో ఘనంగా సన్మానించారు. ఎన్ ఎంఆర్ వ్యవస్థాపక, యువసేన రాష్ట్ర అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ ను జహీరాబాద్ ఎన్ ఎంఆర్ సోషల్ మీడియా బృందం శనివారం కలిశారు. జహీరాబాద్ నియోజకవర్గ ఎన్ఎంఆర్ సోషల్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. జహీరాబాద్ టౌన్ ఇంచార్జీ ఎం. నరేష్ ముదిరాజ్, బోల్గరి రవి ముదిరాజ్, జి. హరీష్ ముదిరాజ్, జహీరాబాద్ మండలం ఇంచార్జీలు దత్తు ముదిరాజ్, కొండాపురం శ్రీనివాస్ ముదిరాజ్, ఝరాసంఘం మండలం ఇంచార్జీ మొగుడంపల్లి గోపాల్ ముదిరాజ్, బంటు శ్రీనివాస్ ముదిరాజ్, నాయకుని రాజు ముదిరాజ్, కోహిర్ మండలం ఇంచార్జీ షికారి శ్రీనివాస్ ముదిరాజ్, మద్దూరి జగదీశ్వర్ ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్, మొగుడంపల్లి మండలం ఇంచార్జీ చిట్యాల శ్రీశైలం ముదిరాజ్, డి.మహేష్ ముదిరాజ్, నాల్కల్ మండలం ఇంచార్జి. బిజిలి పూర్ నర్సింలు ముదిరాజ్ ను నియమించడం జరిగింది.

# ఇష్ట కాలేజీలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు





అమీన్ పూర్. మేజర్ న్యూస్.....అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐఐటి రామయ్య ఇష్ట కాలేజీలో విద్యార్థులకు ఇష్ట కాలేజ్ యాజమాన్యం మెడి స్టార్ హాస్పటల్ సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు విద్యార్థులకు ఉ చితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ తులసి మాట్లాడుతూ తమ కాలేజీలో చదువుతున్న విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని తమ కాలేజీలో విద్యతో పాటు విద్యార్థుల సంక్షేమమే తమ ధ్యేయమని విద్యార్థులు ఎప్పుడు కూడా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కాలేజ్ పై నమ్మకముతో తమ పిల్లలని ఐఐటి రామయ్య ఇష్ట కాలేజ్ లో చదివిస్తున్నారని వారి బాబుగోలు చూసుకోవడం మా కాలేజ్ బాధ్యత అని అన్నారు. డాక్టర్ మాట్లాడుతూ ఐఐటి రామయ్య ఇష్ట కాలేజ్ విద్యార్థులకు మెడి స్టార్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని కాలేజ్ యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కాలేజీలోని విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా ముందుకు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం జరిగిందని కొంతమందికి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని వాటిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఆరోగ్య సమస్యలను ముందుగా గుర్తించి సరైన వైద్యం చేస్తే అనారోగ్యం పాలు కాకుండా కాపాడవచ్చు అని డాక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ లెక్చరల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో మాజీ మంత్రి హరీష్ రావు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు క్యాంప్ కార్యాలయంలో 167 మంది లబ్ధిదారులకు 38 లక్షల 54 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతు వర్షాలు పడుతలేవు పత్తి చేనులు ఎండిపోయే పరిస్థితి ఉందని ఈ సారి ఎందుకో లోటు వర్షపాతం ఏర్పడిందన్నారు.రేవంత్ రెడ్డి ఏమో మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తుండని మహారాష్ట్రలో వర్షాలు పడుతుంటే ఇవాళ గోదావరి నదిలో ఎనిమిది లక్షల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయని అంటే రోజుకు 80 టీఎంసీల నీళ్లు పోతున్నాయని అన్నారు.గట్టిగా మోటర్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయక సాగర్ నిండిపోతుందని అట్లా అన్ని రిజర్వాయర్లు నింపొచ్చని తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని మేడిగడ్డ బ్రిడ్జి పైన లారీలు మోటర్లు నడుస్తున్నాయని గుర్తు చేశారు.ఒకవేళ మేడిగడ్డ మొత్తానికే కూలితే మోటర్లు లారీలు ఎందుకు నడుస్తున్నాయని నిలదీశారు.రంగనాయక సాగర్ కాళేశ్వరం కాదా,మల్లన్న సాగర్ కాళేశ్వరం కాదా,కొండపోచమ్మ సాగర్ కాలేశ్వరం కాదా అంటూ ప్రశ్నించారు.ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని దమ్ముంటే అసలు అసెంబ్లీ పెట్టమని అడిగినాని తెలిపారు.చర్చిద్దాం అన్నావ్ కదా మైక్ కట్ చేయకుండా ఎంతసేపైనా మాట్లాడుకుందాం సత్తా ఉంటె, దమ్ముంటే పెట్టు అసెంబ్లీ నువ్వేం చేసావో మేము ఏం చేసామో మాట్లాడుదామని సవాల్ విసిరారు.అన్ని అబద్దాలు మాట్లాడటం తప్ప ఎం తెల్సు నీకు కృష్ణ నదిలోకి నీళ్లొచ్చి 36 రోజులైనా ఎందుకు కల్వకుర్తి మోటార్లు స్టార్ట్ చెయ్యలేదని నువ్వు మోటార్లు ఆన్ చేస్తావా మేము చేయాలా అని మేము ప్రశ్నిస్తే కల్వకుర్తికి మోటార్లు ఆన్ చేసారు.కేసీఆర్ మీద

తన మీద కోపం ఉంటే తమ మీద కేసులు వెయ్యాలి కానీ రైతులు ఏం చేశారు కాళేశ్వరం ఏం చేసిందని కాళేశ్వరం ఓపెన్ చేస్తే కేసీఆర్ కి పేరు వస్తుందని ఓర్వలేక నీళ్లు ఆపుతుండని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

# తీన్మార్ మల్లన్నకు సన్మానం

**జహీరాబాద్ పర్యటనలో భాగంగా కొండాపూర్ మండలంలో తీన్మార్ మల్లన్న**

**- గౌరీ రెడ్డి, శ్రీధర్ రెడ్డి శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు**



కొండాపూర్ మేజర్ న్యూస్ : జహీరాబాద్ పర్యటనలో భాగంగా ప్రముఖ ప్రజా పక్ష నాయకుడు తీన్మార్ మల్లన్న కొండాపూర్ మండల పరిధిలోని ఓ ప్రైవేట్ దాబా వద్ద తాత్కాలికంగా విశ్రాంతి తీసుకున్నారు. ఈ సందర్భంగా గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి అతనిని మర్యాదపూర్వకంగా కలుసుకుని, శాలువాతో సన్మానించారు. మల్లన్నతో కొద్ది సేపు ముచ్చటించిన వారు, సమకాలీన రాజకీయ అంశాలపై చర్చించారు.

# దేవాలయాల నిర్మాణానికి రూ.1.5 లక్షల విరాళం ఇచ్చిన హరీశ్ రావు



మేజర్ న్యూస్, నంగునూరు: సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నిర్మిస్తున్న దేవాలయాల నిర్మాణానికి మాజీమంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రూ. 1.5 లక్షల విరాళం అందించారు. నంగునూరులో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయ నిర్మాణానికి రూ.ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు. రెడ్డి సంఘం సభ్యులు ఇటీవల హరీష్ రావు గారిని కలసి అమ్మవారి దేవాలయానికి హరీశ్ రావు సహాయం కావాలని కోరారు. ఈ మేరకు రెడ్డి సంఘం నాయకులకు శనివారం సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో రూ.ఒక లక్ష అందించారు. భవిష్యత్ లో దేవాలయ అభివృద్ధికి మరింత సహాయం అందిస్తానని రెడ్డి సంఘం ప్రతినిధులకు చెప్పారు. నంగునూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని ఇటీవల ఎస్సీ సంఘం సభ్యులు ఇటీవల హరీశ్ రావుని కలసి కోరారు. ఈ మేరకు ఈ వారం సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ సంఘం డి. ఈ సందర్బంగా రెడ్డి సంఘం, ఎస్సీ సంఘం నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్‌తా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**- ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే కాంగ్రెస్ పార్టీ.. - బీసీల పెద్ద పీట... కాంగ్రెస్ ప్రభుత్వం**

**- నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : బీసీల అస్తిత్వాన్ని గుర్తించి రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ క్యాబినెట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బీసీల అస్తిత్వాన్ని గుర్తించి,రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తూ , 42 శాతం రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదించడం హర్షించదగ్గ విషయం అని వారు అన్నారు.ఈ నిర్ణయం బీసీ హక్కుల సాధన దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని, రాబోయే రోజుల్లో అన్ని వర్గాలను సమానంగా ప్రాతినిధ్యం కల్పిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ లు శ్రీనివాస్ గౌడ్, లలిత నర్సింగ్ నాయక్, నాయకులు ఉదయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఎద్దు మల్లేష్ యాదవ్ విజయ్ యాదవ్, రామా గౌడ్, హరీష్ వర్ధన్, ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ మారెల్లి అనిల్, హకీమ్, గుర్రాల అశోక్, సుధీర్ గౌడ్, కుమ్మరి నాగేష్, దాడిగా నరేష్, సురేష్ గౌడ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభు గౌడ్

**: రాజకీయంగా బీసీలకు న్యాయం జరిగిందన్న అభిప్రాయంతో కృతజ్ఞతలు**



సంగారెడ్డి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు ప్రభు గౌడ్ శుక్రవారం సచివాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభు గౌడ్ మాట్లాడుతూ, “ఇది బీసీ వర్గాలకు రాజకీయంగా చాలా పెద్ద విజయం. ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం అనేది బీసీల హక్కుల సాధనలో మైలురాయిగా నిలుస్తుంది. దీని వల్ల బీసీలకు స్థానిక స్థాయిలో ఎక్కువ పదవులు దక్కే అవకాశం ఉంది” అని పేర్కొన్నారు. బీసీ వర్గాలకు న్యాయం చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి ఈ నిర్ణయం నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాన్ని దేశంలోనే ఆదర్శంగా చూపించేలా తీర్చిదిద్దినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వర్గాల్లో ఈ నిర్ణయం పట్ల విస్తృతంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని ఆయన చెప్పారు.

# తెలంగాణ కాలనీలో జోరుగా అక్రమ నిర్మాణాలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ గ్రామం సర్వే సంఖ్య 27లో గల తెలంగాణ కాలనీలో యదేచ్చగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని తక్షణమే వాటిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు బాలయ్య శుక్రవారం తహసిల్దార్ దేవదాస్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరతీసి కొందరి వ్యక్తులు 80 గజాల చొప్పున ప్లాట్లు చేసి అమాయకులకు విక్రయిస్తున్నారని వాపోయారు. ప్రశ్నిస్తే వీటిపై కోర్టు స్టే ఆర్డర్ ఉందంటూ సుమారు 50 ఇండ్లను అక్రమంగా నిర్మిస్తున్నారని, దీంతో విలువైన ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతున్నాయని అధికారులకు విన్నవించారు. కాగా ఈ సమస్యపై పలుమార్లు రెవెన్యూ యంత్రాంగానికి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ప్రభుత్వ ఆదాయానికి గండిపడేలా అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# నేడే ఉరడమ్మ అమ్మవారికి బోనాల మహోత్సవం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని గ్రామ దేవత అయిన ఉరడమ్మ అమ్మవారికి 13వతేది ఆదివారం నాడు పూజాకార్యక్రమాలు, బోనాల మహోత్సవం ను నిర్వహించనున్నట్లు గ్రామ-స్తులు తెలిపారు,ఈ సందర్భంగా భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.